ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 19.11.2026 సమయం: 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. భారతదేశ వృద్ధి అవకాశాలను సృష్టిస్తోందని, వాటిని అందిపుచ్చుకోవడానికి సిద్ధంగా ఉండాలని దేశీయ పరిశ్రమలకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు.

2. 21వ శతాబ్దంలో ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు కొత్త దిశను నిర్దేశించడంలో భారత్, అమెరికా దేశాలు కీలక పాత్ర పోషించగలవని లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా అన్నారు.

3. భారత్-జపాన్ భాగస్వామ్యంలో రక్షణ, భద్రతా సహకారం కీలకంగా మారిందని రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్ అన్నారు.

4. పశ్చిమ-మధ్య బంగాళాఖాతంలో ఏర్పడిన అక్వాన్ తీవ్ర తుపాను రేపు మధ్యాహ్నం నర్సాపురం, పూరీ మధ్య తీరం దాటే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ తెలిపింది.

PM

భారతదేశ వృద్ధి అవకాశాలను సృష్టిస్తోందని, వాటిని అందిపుచ్చుకోవడానికి సిద్ధంగా ఉండాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దేశీయ పరిశ్రమలకు పిలుపునిచ్చారు. న్యూఢిల్లీలోని భారత్ మండపంలో ఈ రోజు జరిగిన ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ - ఫిక్కీ శతాబ్ది సదస్సులో మోదీ ప్రసంగించారు. వచ్చే 20 ఏళ్లలో తీసుకునే ప్రతి దీర్ఘకాలిక పెట్టుబడి నిర్ణయానికి 'ఇండియా ఫస్ట్ ను పునాదిగా చేసుకోవాలని మోదీ కోరారు.

S/B-PM-INDIA

NSD

BIRLA - IND US SUMMIT

21వ శతాబ్దంలో ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు సరికొత్త దిశను నిర్దేశించడంలో భారత్, అమెరికా దేశాలు కీలక పాత్ర పోషించగలవని లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా అన్నారు. ఈ దిశగా ద్వైపాక్షిక సంబంధాలను పార్లమెంటరీ దౌత్యం, ప్రజాస్వామ్య సంభాషణ మరింత బలోపేతం చేస్తాయని బిర్లా అన్నారు. న్యూఢిల్లీలో జరిగిన 23వ భారత్ -అమెరికా ఆర్థిక సదస్సు ప్రారంభ సమావేశంలో స్పీకర్ ప్రసంగించారు. అమెరికా అధునాతన సాంకేతికత, పరిశోధన సామర్థ్యాలతో పాటు, దేశంలోని విస్తారమైన ఆర్థిక సామర్థ్యం, నైపుణ్యం కలిగిన మానవ వనరులు, తయారీ సామర్థ్యం భవిష్యత్ సాంకేతికతల ఉమ్మడి అభివృద్ధికి కొత్త అవకాశాలను అందిస్తాయని అన్నారు.

ఏఐ, సెమీకండక్టర్లు, అంతరిక్ష సాంకేతికత, డిజిటల్ మౌలిక సదుపాయాలు, నైపుణ్యాభివృద్ధి రంగాలలో సహకారాన్ని ప్రోత్సహించడం అత్యవసరమని చెప్పారు. ప్రజాస్వామ్య దౌత్యం, సాంకేతిక సహకారం, ఉమ్మడి దార్శనికతపై ఆధారపడిన భారత్-అమెరికా భాగస్వామ్యం ప్రజల జీవితాలలో సానుకూల మార్పులను తీసుకువస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. 2047 నాటికి 'వికసిత్ భారత్' దార్శనికతకు కూడా ఈ భాగస్వామ్యం కొత్త వేగాన్ని అందిస్తుందని బిర్లా అన్నారు.

NSD

YADAV- WINTER ACTION PLAN

ఢిల్లీలో వాయు కాలుష్య నియంత్రణ కోసం శీతాకాల కార్యాచరణ ప్రణాళికల సంసిద్ధత, అమలును అంచనా వేయడానికి కేంద్ర పర్యావరణ, అటవీ, వాతావరణ మార్పుల శాఖ మంత్రి భూపేందర్ యాదవ్ ఈ రోజు తుర్కియే నుండి వర్చువల్‌గా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ప్రస్తుత శీతాకాలంలో రోజువారీ

పర్యవేక్షణ, ప్రతి స్థాయిలో స్పష్టమైన జవాబుదారీతనాన్ని నిర్ధారించాలని సంబంధిత ప్రజాప్రతినిధులు, అధికారులను కోరారు. ఉల్లంఘనలపై కఠిన వైఖరి అవలంబిస్తూ, మున్సిపల్ వ్యర్థాలు, ఎండిన ఆకులు, బయోమాస్‌ను బహిరంగంగా కాల్చడాన్ని ఉపేక్షించవద్దని, ఉల్లంఘనలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అదికారులను ఆదేశించారు. ఫిర్యాదులపై గంటల వ్యవధిలోనే స్పందించడానికి ప్రతి వార్డులో క్విక్ రెస్పాన్స్ టీమ్‌లను అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు.

NSD

HYD Nitin Gadkari

భారతదేశాన్ని ప్రపంచంలోనే అగ్రగామి ఆర్థిక శక్తిగా, 2047 నాటికి వికసిత్ భారత్‌గా తీర్చిదిద్దడంలో ప్రపంచస్థాయి రహదారుల మౌలిక సదుపాయాలు కీలక పాత్ర పోషిస్తాయని కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ అన్నారు. జాతీయ రహదారుల నాణ్యత విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీపడేది లేదని, నిర్లక్ష్యం, అవినీతికి పాల్పడే కాంట్రాక్టర్లు, అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

హైదరాబాద్ లో ఈరోజు 85వ ఇండియన్ రోడ్స్ కాంగ్రెస్ సదస్సును ప్రారంభించిన అనంతరం కేంద్ర మంత్రి మాట్లాడుతూ.. రహదారుల అభివృద్ధికి ఇంజినీర్లు, పరిశోధకులు నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని, ప్రత్యామ్నాయ నిర్మాణ సామగ్రిని వినియోగించాలని సూచించారు. దేశంలో ఏటా సుమారు 22 లక్షల కోట్ల రూపాయల విలువైన శిలాజ ఇంధనాల దిగుమతులను తగ్గించేందుకు ఇథనాల్, బయోడీజిల్, హైడ్రోజన్ వంటి ప్రత్యామ్నాయ ఇంధనాల వినియోగం పెరగాలన్నారు.

S/B – NTTIN GADKARI

DESK

RAJNADH SINGH

ఇరు దేశాల మధ్య రక్షణ, భద్రతా సహకారాన్ని బలోపేతం చేయడానికి రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఈ రోజు టోక్యోలో జపాన్ రక్షణ మంత్రి షింజిరో కోయిజుమితో ప్రతినిధి స్థాయి చర్చలు జరిపారు. భారత్-జపాన్ భాగస్వామ్యంలో రక్షణ, భద్రతా సహకారం కీలకంగా మారిందని రాజ్ నాథ్ సింగ్ అన్నారు. ఉమ్మడి అభివృద్ధి, రక్షణ తయారీ, దీర్ఘకాలిక సాంకేతిక భాగస్వామ్యాలపై మరింత దృష్టి సారించాల్సిన అవసరాన్ని ఆయన తెలియజేశారు. మంత్రుల స్థాయి చర్చలో ఇరుపక్షాలు అత్యంత అర్థవంతమైన చర్చలు జరిపాయని జపాన్ రక్షణ మంత్రి తెలిపారు.

అంతకుముందు విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్. జైశంకర్, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ జపాన్ మంత్రులు తోషిమిత్సు మోటెగి, షింజిరో కోయిజుమిలతో కలిసి విదేశాంగ, రక్షణ మంత్రుల చర్చకు సహ-అధ్యక్షత వహించారు. ద్వైపాక్షిక రక్షణ, భద్రతా సంబంధాలను మరింత బలోపేతం చేయడానికి తమ నిబద్ధతను ఇరుపక్షాలు పునరుద్ఘాటించాయి.

NSD

IMD-WEATHER

పశ్చిమ-మధ్య బంగాళాఖాతంలో ఏర్పడిన అక్వాన్ తీవ్ర తుపాను రేపు మధ్యాహ్నం నర్సాపురం, పూరీ మధ్య తీరం దాటే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ తెలిపింది. తీరం దాటే సమయంలో గరిష్టంగా గంటకు 90-100 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని, నైరుతి, పశ్చిమ-మధ్య, వాయువ్య బంగాళాఖాతంలోకి రేపటి వరకు మత్స్యకారులు వేటకు వెళ్లరాదని వాతావరణ శాఖ సూచించింది. కోస్తాంధ్రప్రదేశ్, ఒడిశాలలో రేపటి వరకు అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున వాతావరణ సంస్థ రెడ్ అలర్ట్ జారీ చేసింది. పశ్చిమ బెంగాల్, నాగాలాండ్, మణిపూర్, మిజోరం, త్రిపురలోని పలు ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తాయని ఐఎండీ తెలిపింది. అలాగే, రేపటి వరకు అండమాన్ నికోబార్ దీవులలో ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనా వేసింది. మరోవైపు, రాబోయే నాలుగు రోజుల

పాటు ఢిల్లీ, హర్యానా, పంజాబ్ , చండీగఢ్‌లలో దట్టమైన పొగమంచు ఏర్పడే అవకాశం ఉందని పేర్కొంది.

NSD

JADHAV- CCRH

బాధ్యతాయుతమైన యాంటీమైక్రోబయల్ వినియోగాన్ని ప్రోత్సహించడానికి సెంట్రల్ కౌన్సిల్ ఫర్ రీసెర్చ్ ఇన్ హోమియోపతి ఈ రోజు న్యూఢిల్లీలో యాంటీమైక్రోబయల్ నిరోధకతపై జాతీయ స్థాయి కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ సభను ఉద్దేశించి ఆయుష్ మంత్రి ప్రతాప్‌రావు జాదవ్ ప్రసంగిస్తూ, యాంటీబయాటిక్స్‌ను విచక్షణారహితంగా ఉపయోగించకూడదని, ప్రతి అనారోగ్యానికి వాటిని ఉపయోగించాల్సిన అవసరం లేదని చెప్పారు. సాధారణ జలుబు, ఫ్లూ వంటి వైరల్ ఇన్ఫెక్షన్లపై యాంటీబయాటిక్స్ పనిచేయవని ఆయన స్పష్టం చేశారు. ఔషధాలను విచక్షణతో వినియోగించేలా ప్రజలను ప్రోత్సహించడానికి అవగాహన, సామూహిక బాధ్యత అత్యవసరమని జాదవ్ తెలియజేశారు. వైద్యుల సూచన మేరకు మాత్రమే యాంటీబయాటిక్స్ ను ఉపయోగించాలని, సూచించిన కోర్సును పూర్తి చేయాలని మంత్రి పిలుపునిచ్చారు.

NSD

EVE SITHARAMAN - PRE BUDGET

రాబోయే 2027-28 కేంద్ర బడ్జెట్‌కు సంబంధించి కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఈ రోజు న్యూఢిల్లీలో ఐటీ రంగానికి చెందిన నిపుణులు, భాగస్వాములతో నిర్వహించిన ఆరో బడ్జెట్ పూర్వ సంప్రదింపుల సమావేశానికి అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో ఆర్థిక వ్యవహారాల శాఖ కార్యదర్శి అనురాధ ఠాకూర్, నీతి ఆయోగ్ సీఈఓ అనురాగ్ జైన్, ముఖ్య ఆర్థిక సలహాదారు డాక్టర్ వి. అనంత నాగేశ్వరన్ కూడా పాల్గొన్నారు. ఎలక్ట్రానిక్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖకు చెందిన సీనియర్ అధికారులు కూడా ఈ

సమావేశానికి హాజరయ్యారు. రాబోయే కేంద్ర బడ్జెట్‌కు సంబంధించి మౌలిక సదుపాయాలు, ఇంధనం, సుస్థిరత రంగాల నిపుణులతో ఆర్థిక మంత్రి ఏడో బడ్జెట్ పూర్వ సంప్రదింపుల సమావేశానికి అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో ఆర్థిక వ్యవహారాల శాఖ, నూతన, పునరుత్పాదక ఇంధన మంత్రిత్వ శాఖ కార్యదర్శులు, సీఈఏ పాల్గొన్నారు. రోడ్డు రవాణా, రహదారుల మంత్రిత్వ శాఖకు చెందిన సీనియర్ అధికారులు కూడా ఈ సమావేశంలో పాల్గొన్నారు.

NSD

VP - JABALPUR STUDENTS

ఉపరాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్ ఈ రోజు న్యూఢిల్లీలోని ఉపరాష్ట్రపతి భవన్‌లో బీజేపీ ఎంపీ ఆశిష్ దూబే నేతృత్వంలోని జబల్‌పూర్ పాఠశాలల విద్యార్థులు, ఉపాధ్యాయుల ప్రతినిధి బృందంతో ముచ్చటించారు. ఈ సందర్భంగా ఉపరాష్ట్రపతి మాట్లాడుతూ... విద్యార్థులు బాగా చదువుకోవాలని, ప్రజాస్వామ్య విలువలను నిలబెట్టాలని, బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగాలని, 2047 నాటికి 'వికసిత్ భారత్' దార్శనికతకు తోడ్పడాలని ప్రోత్సహించారు. మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, సోషల్ మీడియాను బాధ్యతాయుతంగా ఉపయోగించాలని కూడా రాధాకృష్ణన్ వారిని కోరారు.

NSD

PM- SCO FORUM

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రేపు న్యూఢిల్లీలోని పురానా ఖిల్లా వద్ద మొట్టమొదటి షాంఘై సహకార సంస్థ నాగరికత చర్చా వేదికను ప్రారంభిస్తారు. ఈ సందర్భంగా మోదీ సభను ఉద్దేశించి ప్రసంగిస్తారు. ఈ ప్రాంతంలోని సుసంపన్నమైన, ఒకదానితో ఒకటి ముడిపడి ఉన్న నాగరికత వారసత్వాన్ని వేడుకగా జరుపుకోవడం, ప్రజల మధ్య సంబంధాలను బలోపేతం

చేయడం, సాంస్కృతిక సంభాషణలు, సహకారాన్ని ప్రోత్సహించడం ఈ మూడు రోజుల వేదిక లక్ష్యం.

NSD

Prime Minister Narendra Modi has said, India's growth story is creating new opportunities and called upon Indian industries to be prepared to seize them. Mr Modi was addressing the gathering on centenary convention of industry body Federation of Indian Chambers of Commerce and Industry (FICCI) at Bharat Mandapam in New Delhi today. Calling upon industry leaders to adopt a long-term vision, Mr Modi urged them to make 'India First' the foundation of every long-term investment decision over the next 20 years.

[S/B-PM-INDIA FIRST -35 SECS]

<><><>

Defence Minister Rajnath Singh today held delegation-level talks with his Japanese counterpart, Shinjiro Koizumi, in Tokyo to strengthen defence and security cooperation between the two countries. In his opening remarks, Mr Singh said defence and security cooperation had emerged as an increasingly important pillar of the India-Japan partnership. He stressed the need to focus more on joint development, defence manufacturing and long-term technological partnerships. Japanese Defence Minister said both sides had held highly meaningful discussions during the 2+2 Ministerial Dialogue.

Earlier in the day, External Affairs Minister Dr S. Jaishankar and Defence Minister Rajnath Singh co-chaired the Foreign and Defence Ministers' Dialogue (2+2) with their Japanese counterparts,Toshimitsu Motegi and Shinjiro Koizumi. Both sides reaffirmed their commitment to further strengthening bilateral defence and security ties.

SANJIO EP-I 19.11.2026
EVE SITHARAMAN - PRE BUDGET

Union Finance Minister Nirmala Sitharaman today chaired the sixth Pre-Budget Consultation with the experts and stakeholders from the Information Technology sector in connection with the forthcoming Union Budget 2027-28, in New Delhi. The meeting was also attended by Secretary, Department of Economic Affairs, Anuradha Thakur, CEO of NITI Aayog, Anurag Jain and Chief Economic Adviser Dr. V. Anantha Nageswaran. Senior officials from Ministry of Electronics and Information Technology also attended the meeting.

Later on the day, the Finance Minister chaired the seventh Pre-Budget Consultation with the experts from the infrastructure, energy, and sustainability sectors in connection with the forthcoming Union Budget. The meeting was attended by Secretaries of the Department of Economic Affairs, Ministry of New and Renewable Energy, and the CEA. Senior officials from the Ministry of Road Transport and Highways also attended the meeting.

The Finance Ministry conducts several pre-Budget consultation meetings annually with experts, industry leaders, economists, and state officials. The deliberations seek to ensure the Union budget reflects diverse perspectives and addresses key economic priorities.

<><>SAMARTH/ANUPAM/1712

SANJIO EP-I 19-11-2026

PM- SCO FORUM

Prime Minister Narendra Modi will inaugurate the First Shanghai Cooperation Organisation Civilisational Dialogue Forum at Purana Qila in New Delhi tomorrow. He will also address the gathering on the occasion. The three day forum aims to celebrate the rich and interconnected civilisational heritage of the region, strengthen people-to-people ties and promote cross-cultural dialogue and cooperation.

The inaugural ceremony will feature Civilisations in Conversation - Cultural Show, a presentation combining music, dance, visual storytelling and narration. The Forum will also feature exhibitions showcasing India's archaeological, artistic and literary heritage titled ASTITVA - The Essence of Our Existence. It will offer an immersive account of Delhi's history through archaeological evidence dating from 1200 BCE to 1200 CE. Four thematic sessions will be held on 21st and 22nd November, bringing together scholars, academics, subject experts and cultural

representatives. Discussions will cover cultural expressions such as music and performing arts, textiles, cuisine and traditional games.

<<<>>> SHIVANG/ 1700

SANJIO EP-I 19.11.2026

BIRLA - IND US SUMMIT

Lok Sabha Speaker Om Birla today said that India and the United States of America can play a significant role in charting a new course for the global economy in the 21st century. Addressing the inaugural session of the 23rd Indo-US Economic Summit in New Delhi, Mr Birla said that parliamentary diplomacy and democratic dialogue can further strengthen bilateral relations in this direction. He added that country's vast economic potential, skilled human resources and manufacturing capacity, coupled with America's advanced technology and research capabilities, can open up new opportunities for the joint development of future technologies.

The Lok Sabha Speaker emphasised that it is essential to promote cooperation in AI, Semiconductors, Space Technology and Digital Infrastructure and Skill Development. Mr Birla said that investing in India is not merely about participating in an emerging market, but an opportunity to connect with the world's most significant growth prospects.

He expressed confidence that India-US partnership, based on democratic diplomacy, technological cooperation and a shared vision, will bring positive changes to people's lives. Mr Birla said that the partnership will also give fresh momentum to the vision of a Viskit Bharat by 2047.

<><>SAMARTH/1622 HRS

SANJIO EP-I 19.11.2026

JADHAV- CCRH

The Central Council for Research in Homoeopathy today organised a national campaign on Antimicrobial Resistance (AMR) in New Delhi to promote responsible antimicrobial use. Addressing the gathering, Ayush Minister Prataprao Jadhav emphasised that antibiotics should not be used indiscriminately and are not required for every illness. He noted that antibiotics are ineffective against viral infections such as the common cold and flu. However, self-medication, use of leftover medicines and consumption of antibiotics without medical advice contribute to the growing challenge of AMR. Mr Jadhav underscored that public awareness

and collective responsibility are essential to promoting the judicious use of medicines. Highlighting four key priorities to address AMR, the Minister called for the judicious use of antibiotics strictly on medical prescription and completion of the prescribed course.

<<<>>>SHIVANG/1541

SANJIO EP-I 19.11.2026
YADAV- WINTER ACTION PLAN

Union Minister for Environment, Forest and Climate Change, Bhupender Yadav, today chaired a review meeting virtually from Türkiye with the civic bodies of Delhi, Ghaziabad, Noida, Gurugram and Faridabad to assess preparedness and implementation of their Winter Action Plans for control of air pollution in Delhi-NCR. Mr Yadav is in Antalya, Türkiye, leading Indian delegation at the COP31 United Nations climate change conference.

During the meeting he emphasised that the current winter period demands visible and sustained action on the ground. The Minister requested the concerned public representatives and officials to ensure strict enforcement, daily monitoring and clear accountability at every level. Taking a strong stance against violations, Mr Yadav directed Municipal Corporations to adopt a zero-tolerance approach towards open burning of municipal waste, dry leaves and biomass, and ensure prompt penal action against violators. He called for operationalising Quick Response Teams in every ward to respond to complaints within hours, and fixing accountability of concerned officers for enforcement failures.

<<<>>> AKSHIT/1528

SANJIO EP-I 19.11.2026
VP - JABALPUR STUDENTS

Vice-President C P Radhakrishnan today interacted with a delegation of students and teachers from schools of Jabalpur, led by BJP MP Ashish Dubey, at Uprashtrapati Bhavan in New Delhi. On the occasion, the Vice President encouraged students to embrace education, uphold democratic values, become responsible citizens and contribute to the vision of Viksit Bharat 2047. Mr Radhakrishnan also urged them to say no to drugs and use social media responsibly.

<><>SAMARTH/1523

IMD-WEATHER

The India Meteorological Department (IMD) has said that Severe Cyclonic Storm Akvan over the westcentral Bay of Bengal moved northwards and lay centered over the same region. It is likely to move north-northwestward and cross North Andhra Pradesh and Yanam and South Odisha coasts between Narsapur (Andhra Pradesh) and Puri (Odisha) tomorrow noon as a severe cyclonic storm. It will have the maximum sustained wind speed of 90-100 kilometres per hour gusting to 110 kilometres per hour. The Met Department has advised fishermen not to venture into Southwest, Westcentral and Northwest Bay of Bengal till tomorrow. The Weather Agency has issued a red colour warning for very heavy to extremely heavy rainfall over Coastal Andhra Pradesh and Odisha till tomorrow. According to IMD, places over Gangetic West Bengal, Nagaland, Manipur, Mizoram and Tripura will experience heavy rainfall during the same period. The Met Department has also forecast thunderstorms with lightning and gusty winds over Andaman and Nicobar Islands till Friday. Further, dense fog conditions are likely to prevail over Delhi, Haryana, Punjab and Chandigarh during the next four days.